Eenadu 01-16/12/18.

# మెట్రో స్టేషన్‌లో చేనేత వస్త్ర మేళా



హ్యాండ్లూమ్స్ మేళాను ప్రారంభిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అమీర్‌పేటలోని ఇంటర్ చేంజ్ మెట్రో స్టేషన్‌లో ఏర్పాటైన ఐటీ హ్యాండ్లూమ్స్ మేళాను మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్(ఎఫ్ఎంసీ) ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాలను అందుబాటులో ఉంచిన ప్రత్యేక స్టాల్‌ను ప్రారంభించిన ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ చేనేత కళాకారులు, కార్మికులకు చేయూతనివ్వడం కోసం ఎఫ్ఎంసీ ఈ తరహా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు ప్రోత్సాహకరంగా మెట్రో స్టేషన్లలో ఈ తరహా మేళాను అనుమతించామన్నారు. రోజు 1.17 లక్షల మంది ప్రయాణికులు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తుండటం మెట్రో రైలు విజయవంతమైందనడానికి నిదర్శనమన్నారు. రద్దీగా ఉండే మెట్రో స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎంసీ అధ్యక్షులు ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.